యానిమల్ హీరోయిన్ ఓటీటీ ప్లాట్‌ఫాం ఇదే..!

రణ్‌బీర్ కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్ సినిమాతో తెలుగుతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ పాపులారిటీ సంపా దించుకుంది ఉత్తరాఖండ్ భామ తృప్తి డిమ్రి . ఈ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించిన తృప్తి డిమ్రికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చి చేరుతున్నాయి. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విక్కీ కౌశల్, అమ్మి విర్క్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.ఆనంద్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. నేహా ధూపియా కీలక పాత్రలో నటిస్తోంది. కాగా జులై 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ డిజిటల్ ప్లాట్‌ఫాం ఫైనల్ అయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియో పోస్ట్ థ్రియాట్రికల్ రైట్స్‌ను కొనుగోలు చేసింది. పోస్టర్లు, ప్రమోషన్స్‌తో ఇప్పటికే హైప్ క్రియేట్ అవుతోంది.మరోవైపు విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో మూవీ టీం నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీ థ్రియాట్రికల్ ట్రైలర్‌ను నేడు సాయంత్రం 4: 30 గంటలకు లాంఛ్ చేయనున్నారు.

వెంకటేశ్ హీరోయిన్ ఫైనల్..

సెకండ్ హీరోయిన్ కోసం వేట..!

టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్స్‌లో సినిమా వస్తుందంటే క్యూరియాసిటీ బాగా ఉంటుంది. పక్కా ఎంటర్‌టైన్ మెంట్ గ్యారంటీ అని ప్రేక్షకులు ముందే ఫిక్సయిపోతారు. అలాంటి క్రేజీ కాంబోనే వెంకటేశ్ అనిల్ రావిపూడి ఈ ఇద్దరి కాంపౌండ్ నుంచి వచ్చిన ఎఫ్2, ఎఫ్ 3 సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఈ ఇద్దరూ మరోసారి నవ్వులు పంచేందుకు రెడీ అవుతున్నారు.ఎఫ్2, ఎఫ్ 3 తెరకెక్కించిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. కాగా ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై పలు వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. తాజా అప్‌డేట్ ఒకటి దానిపై క్లారిటీ ఇచ్చేస్తుంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ అయినట్టు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా ఉండబోతుందట. అంతేకాదు కథానుగుణంగా రెండో హీరోయిన్ కూడా ఉండనుండగా.. ఇంతకీ ఎవరినీ తీసుకోబోతున్నారనన్నది సస్పెన్స్ నెలకొంది.ఈ చిత్రం ఆగస్టులో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ రానుంది. కామిక్ స్టైల్ ఉన్న అనిల్ రావిపూడి, వెంకీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా ప్రాజెక్ట్ హ్యాట్రిక్ హిట్‌గా నిలవడం ఖాయమని అప్పుడే అంచనాలు వేసుకుంటున్నారు సినీ జనాలు.

స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న హీనా ఖాన్..

ఇన్‌స్టాలో పోస్ట్

హిందీ బుల్లితెర నటి హీనా ఖాన్ తన అభిమానులకు షాకింగ్ న్యూస్ చెప్పారు. తాను స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్ బాధపడు తున్నట్లు తెలి పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేశారు.'హలో అందరికీ.. నన్ను ప్రేమించే, అభిమానించే ప్రతి ఒక్కరితో ఓ ముఖ్యమైన వార్తను పంచుకోవా లనుకుం టున్నాను. నేను స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధఎ డుతున్నాను. ఇది సవాలుతో కూడుకున్న సమ యం. అయినప్పటికీ నేను చాలా బలంగా ఉన్నాను. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాను. దీన్నుంచి త్వరగా బయటపడతానని బలంగా నమ్ముతున్నాను. ఇలాంటి కష్ట సమయంలో నా పై గౌరవం ఉంచి గోప్యతకు భంగం కలిగించొద్దని మీ అందరినీ కోరుతున్నా. ఆ దేవుడి దయ, కుటుంబసభ్యుల ఆశీస్సులతో నేను పూర్తి ఆరోగ్యంగా ఉంటానని నమ్ము తు న్నాను' అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన పలువురు సెలబ్రిటీలు, అభిమానులు హీనా ఖాన్ త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ పెడుతున్నారు.కాగా, హిందీ టీవీ ఇండస్ట్రీలో హీనా ఖాన్ ఓ పాపులర్ నటి.

'యే రిష్తా క్యా కెహ్లాతా హై' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీనా.. కసౌటి జిందగీ కే, నాగిన్ (5వ సీజన్) సీరియల్స్‌లో ముఖ్యపాత్రలు పోషించింది.

త్వరలోనే నిజం తెలుస్తుంది..

కన్నడ నటుడు దర్శన్‌కు మద్దతుగా నాగశౌర్య

రేణుకాస్వామి హత్యకేసులో పాపులర్ కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్ దర్శన్‌తోపాటు నటి పవిత్రగౌడను పోలీసులు అరెస్ట్ అవడం సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. అయితే అభిమానిని దారుణంగా చంపారంటూ అప్పటి నుంచి దర్శన్‌పై నెట్టింట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ కొందరు మాత్రం దర్శన్ ఇలా చేశాడంటే నమ్మలేకపోతున్నామంటూ అభిప్రాయపడుతున్నారు. తాజాగా దర్శన్‌కు టాలీవుడ్ యాక్టర్ నాగశౌర్య మద్దతుగా నిలిచాడు.నాగశౌర్య ఇన్‌స్టాగ్రామ్‌లో దర్శన్‌తో దిగిన ఫొటో ఒకటి షేర్ చేస్తూ.. అభిమాని మరణం పట్ల నా మనసు కలిచివేస్తుంది. ఈ కష్ట సమయంలో మృతుడి కుటుంబానికి బలం చేకూరాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నా. ఈ సమస్యపై ప్రజలు వెంటనే ఓ నిర్ణయానికి రావడం పట్ల నిరాశచెందాను. దర్శన్ అన్న ఎవరికీ హాని కలిగించే వ్యక్తి కాదు. అతని దాతృత్వాన్ని, దయగల స్వభావాన్ని ఇతరులకు సాయపడటంతో నిబద్ధతను అతని గురించి బాగా తెలిసిన వారు చెప్తారు.దర్శన్ ఎల్లప్పుడూ అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే కాదు.. చాలా మందికి సపోర్టుగా ఉన్నారు. నా భయంలో ఈ వార్తలను నేను అంగీకరించలేను. మన న్యాయవ్యవస్థపై నమ్మకముంది.

మరో ఓటీటీ ప్లాట్‌ఫాంలో ఫహద్ ఫాసిల్ ఆవేశం

ఈ ఏడాది విడుదలై గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన మాలీవుడ్ సినిమాల్లో ఒకటి ఆవేశం పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ లీడ్ రోల్‌లో నటించాడు. రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరె క్షన్‌లో యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకె క్కింది. ఏప్రిల్ 11న విడుదలైన ఈ చిత్రం తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది.రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.150 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. కాగా థియేటర్లను షేక్ చేసిన ఆవేశం పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో సందడి చేస్తోంది. కాగా ఈ సినిమాకు మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు జియో సినిమాలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఆవేశం హిందీ వెర్షన్ ఇంగ్లీష్ సబ్ టైటిల్స్‌తో అందుబాటులో ఉంది. మరి ఈ సినిమాకు నాన్ మలయాళీస్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించింది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఇప్పటికే ఓ రికార్డు ఆవేశం ఖాతాలో ఉంది. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. వీటిలోతెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్..

ఎంట్రీతోనే ఆర్ఆర్ఆర్ రికార్డు బ్రేక్..

ప్రభాస్ కల్కి 2898 ఏడీ వసూళ్లు ఇవే

తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయిని గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద చాటి చెప్పిన చిత్రం ఆర్ఆర్ఆర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మల్టీస్టారర్‌గా వచ్చిన ఈ మూవీ విడుదలైన మొదటి రోజు నుంచే రికార్డు వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. ఇప్పుడిదే బాటలో ప్రభాస్ –నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన కల్కి 2898 ఏడీ కూడా పయనిస్తోంది.తాజాగా నైజాం, నార్త్ అమెరికాలో వచ్చిన కలెక్షన్లు అప్‌డేట్స్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. కల్కి 2898 ఏడీతొలి రోజే ఆర్ఆర్ఆర్ సినిమా రికార్డు బ్రేక్ చేసి వార్తల్లో నిలిచింది. నైజాంలో ఆర్ఆర్ఆర్ ఫస్ట్ డే కలెక్షన్లు రూ.23 .55 కోట్లు రాబట్టగా.. కల్కి 2898 ఏడీ రూ.24 కోట్లతో ఆ రికార్డును అధిగమిం చింది. నార్త్ అమెరికన్ ప్రీమియర్స్‌లో ఆర్ఆర్ఆర్ రూ.28,37,34,080 కోట్లు రాబట్టగా..కల్కి 2898 ఏడీ రూ.32,54,59,680.00 కోట్లతో తన సత్తా చాటుతోంది.

హీరో విజయ్ మంచి మనసు..

పది, ఇంటర్ టాపర్‌లకు సన్మానం..

ఈ

ఏడాది తమిళనాడులో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను తమిళ స్టార్ దళపతి విజయ్ సన్మానించారు. తమిళనాడు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు 10వ తరగతి టాపర్‌లు, ముగ్గురు ఇంటర్మీడియట్ టాపర్‌లకు విజయ్ సన్మానం చేశారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా టెన్త్, ఇంటర్ టాప్ 3లో నిలిచిన విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారిని సన్మానించారు అదేవిధంగా వారికి సర్టిఫికెట్‌తోపాటు రివార్డులను కూడా అందజేశారు.విజయ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారు. రాష్ట్రంలోని తన అభిమాన సంఘాల ద్వారా సమాజానికి సేవ చేస్తుంటారు. వదర బాధితులకు, కష్టాల్లో ఉన్న వారికి తనవంతు సాయం చేయడంలో ముందుంటారు. అదే సమయంలో విద్యార్థులకు సాయం చేయడంలో కూడా విజయ్ ఏ మాత్రం వెనుకాడరు. వారిని ప్రోత్సహించేందుకు ఖరీదైన బహుమతులు కూడా ఇస్తుంటారు. గతేడాది ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్న ఓ విద్యార్థినికి విజయ్ ఏకంగా డైమండ్ నెక్లెస్‌ను కానుకగా ఇచ్చిన సంగతి తెలిసిందే. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు పై చదువుల కోసం తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. ఇప్పుడు మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం 'గోట్' చిత్రంలో నటిస్తున్నారు. సురేశ్ ప్రభు డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో విజయ్ ద్విపాత్రాభినయం చేయనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, అజ్మల్ అమీర్, వైభవ్, లైలా, మోహన్, అరవింద్ ఆకాష్, అజయ్ రాజ్ నటిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ విజయదశమి కానుకగా సెప్టెంబర్ 5, 2024న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమాల్లో ఓ వెలుగు వెలుగుతున్న ఈ స్టార్ ఇటీవలే ఓ రాజకీయ పార్టీని కూడా నెలకొల్పాలాడు. 'తమిళగ వెట్రి కళగం' పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే.

సస్పెన్స్‌కు తెర.. ఫైనల్‌గా సూర్య కంగువ విడుదలపై క్లారిటీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఈ స్టార్ హీరో కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రాల్లో ఒకటి కంగువ . సూర్య 42 ప్రాజెక్ట్‌గా పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేప థ్యంలో వస్తోన్న ఈ మూవీని శివ డైరెక్ట్ చేస్తున్నాడు. మేక ర్స్ లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

కాగా ఈ చిత్రం ఎప్పుడు విడుదల అవుతుందనే దానిపై ఏదో ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉన్నా.. అధికారిక ప్రకటన మాత్రం బయటకు రాలేదు. తాజాగా కంగువ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. కంగువ దసరా కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది.

ఈ చిత్రాన్ని 2024 అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇన్నాళ్లుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెర దించడంలో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు.ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు.. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్–యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది.

ఇండియన్ 2కు సైన్ చేయడానికి ప్రేరణ అదే : కమల్ హాసన్

పాన్ ఇండియా మూవీ ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి ఇండియన్ 2 కమల్‌హాసన్ క్రేజీ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రం ప్రపం చవ్యాప్తంగా జులై 12న తెలుగు, తమిళం, మల యాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే లాంఛ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది.కాగా ప్రమోషనల్ ఈవెంట్‌లో ఇండి యన్ 2 చేయడానికి కారణమేంటో చెప్పాడు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com